మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 143
పేజీలు : 3

మంగళవారం 16 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## రాజ్ కుమార్ గోయల్ ప్రమాణ స్వీకారం

- ద్రౌపది ముర్ముచేతుల మీదుగా

**టి మీడియా ,డిసెంబర్ 15 , న్యూఢిల్లీ:**



మాజీ ఐఏఎస్ అధికారి రాజ్ కుమార్ గోయల్సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా ప్రధాన సమాచార కమిషనర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో నిరాడబరంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర సిబ్బంది శాఖ సహాయం మంత్రి జితేంద్ర సింగ్, తదితరులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ప్యానెల్ గత వారం గోయల్ పేరును సీఐసీగా సిఫార్సు చేసింది. గోయల్ అరుణాచల్ ప్రదేశ్–గోవా–మిజోరం–కేంద్రపాలిత ప్రాంతాల) క్యాడర్‌కు చెందిన 1990 బ్యాచ్ (పదవీ విరమణ చేసిన) ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి. ఆయన ఆగస్టు 31న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయ విభాగం కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు.

# ఉపాధి హామీ చట్టం అవుట్..?

## పేరును మార్చుతూ పార్లమెంట్ ఆమోదం

## పని దినాల సంఖ్య 125 రోజులకు పెంపు

**టి మీడియా ,డిసెంబర్ 15 , ఢిల్లీ బ్యూరో :**





గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని' రద్దు చేసేందుకు మోదీ సర్కార్? సిద్ధమైంది. దీని స్థానంలో గ్రామీణుల ఉపాధి కోసం కొత్త చట్టాన్నితెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్?సభ సభ్యులకు అందించింది. అంతేకాదు లోక్‌సభ అనుబంధ కార్యకలాపాల జాబితాలో కూడా ఈ బిల్లును చేర్చింది. ఇటీవలే ఈ పథకం పేరును 'పూజ్య బాపు గ్రామీణ్? రోజ్?గార్? యోజన'గా మార్చిన మోదీ సర్కార్?, ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్నే లేపేసేందుకు సన్నద్ధమవుతుండడం గమనార్హం. వాస్తవానికి ఈ పథకాన్ని 2005లో యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా దాని పేరు మార్చారు. కాగా, ఇప్పుడు దీన్ని పూర్తిగా రద్దు చేసి, కొత్తగా 'వికసిత్? భారత్?–గ్యారెంటీ ఫర్? రోజ్?గార్ అండ్ అజీవికా మిషన్? (గ్రామీణ్?)' బిల్లు, 2025ను మోదీ సర్కార్? తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. వికసిత్? భారత్? 2047 లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారని సమాచారం. కొత్త బిల్లులో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ప్రస్తుత పార్లమెంట్? శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును లోక్?సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది.


**గాంధీజీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు!**

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణఅ రోజ్?గార్? యోజనగా మార్చింది. పనిలోపనిగా పని దినాల సంఖ్యను 100 నుంచి 125 రోజులకు, కనీస వేతనాన్ని రూ.240కు పెంచింది. అయితే తాజాగా ఆ పథకాన్నే రద్దు చేసేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతుండడంపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఏదైనా పథకం పేరు మార్చినప్పుడల్లా, కార్యాలయాల్లో, స్టేషనరీలో చాలా మార్పులు చేయాల్సి వస్తుంది. దీని కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత చేసినప్పటికీ దీని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? ఎందుకు ఇలా చేస్తున్నారు? ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు? మహాత్మా గాంధీ మన దేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఆయనను గొప్ప నాయకుడిగా పరిగణిస్తుంది. అయినప్పటికీ ఆయన పేరును తొలగించడం వెనుక ఉద్దేశం ఏమిటో నాకు నిజంగా అర్థం కావడం లేదు? ఇంతకీ మీ (మోదీ సర్కార్?) ఉద్దేశం ఏమిటి?" అని పార్లమెంట్? వెలుపల విలేకరుల సమావేశంలో అన్నారు.

వాస్తవానికి మనం పార్లమెంట్?లో నిజమైన ప్రజా సమస్యల గురించి కాకుండా, ఇతర విషయాల గురించి చర్చిస్తున్నాం. అందువల్ల చాలా సమయం వృధా అవుతోంది. డబ్బు వృధా అవుతోంది. వాళ్లకు వాళ్లే అంతరాయం కలిగించుకుంటున్నారు" అని ప్రియాంక గాంధీ అన్నారు. కాగా, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్?సింగ్ చౌహాన్?, ఈ బిల్లు ఉద్దేశం తెలుపుతూ పార్లమెంట్?లో ఓ ప్రకటన చేశారు. అందులో గత 20 ఏళ్లగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాది మంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని తెలిపారు. అయితే సామాజిక భద్రత పథకాల ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు, ప్రభుత్వ పథకాలను మరింత సంతృప్త స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

**బిల్లుకు ఆమోదం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపేరును మార్చుతూ పార్లమెంట్ లో కేంద్రం ప్రవేశ పెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. ఈమేరకు ది వికసిత్ భారత్.. గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్గా మార్చబడింది. కొత్త పథకం ప్రకారం.. పని దినాల సంఖ్య 125 రోజులకు పెరగనుంది. గతంలో 100 రోజుల పని మాత్రమే ఉండేది.తొలుత ఈ పథకం 2005లో అమలులోకి వచ్చింది. కాగా అప్పటి యూపీఏ ప్రభుత్వం 2009 అక్టోబర్ 02 నుంచి దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(గా పేరు మార్చింది. ఈ పథకం కింద.. ప్రతి గ్రామీణ నిరుపేద కుటుంబానికి ఒక ఆర్థిక ఏడాదిలో 100 రోజుల ఉపాధి పొందే హక్కు ఉంటుంది. దీని పనితీరును పరిశీలించేందుకు 2022లో ఓ ప్రత్యేక కమిటీని నియమించింది ఎన్డీఏ ప్రభుత్వం. ఆ కమిటీ తన నివేదికను గతేడాది ప్రభుత్వానికి సమర్పించింది.



## పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆస్తి

### సీఎం చంద్రబాబు

**టి మీడియా ,డిసెంబర్ 15 , విజయవాడ :**

తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ఏకైక నాయకుడు పొట్టిశ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆయన జీవితం భవిష్యత్తు తరాలకు తెలియాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన తర్వాత తెలుగుజాతి గుర్తింపు కోసం పోరాడిన మహనీయులని కొనియడారు. పొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం తర్వాత తలెత్తిన ఉద్యమం చూసి విధిలేని పరిస్థితుల్లో నాటి ప్రధాని నెహ్రూ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించారని చంద్రబాబు గుర్తు చేశారు. 2026 మార్చి 16 పొట్టిశ్రీరాములు శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందామని ప్రకటించారు. పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తి శాశ్వతంగా ఉండాలనే కుటుంబ సభ్యుల్ని గౌరవించు కుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు పాల్గొన్నారు. అనంతరం అమరజీవి జీవిత విశేషాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి చంద్రబాబు నివాళులర్పించారు.

**అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం**

58 అడుగుల విగ్రహంతో అమరావతిలో పొట్టిశ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ విగ్రహం స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్?గా నిలుస్తుందని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములకు గుర్తింపు కోసం పోరాడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తేల్చిచెప్పారు. పొట్టి శ్రీరాములు ప్రాణాలు వదిలిన భవనాన్ని అన్ని విధాలా పరిరక్షిస్తామని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు. నెల్లూరులో పొట్టిశ్రీరాములు పుట్టిన ఇంటిని ఓ మెమోరియల్?గా తీర్చిదిద్దుతామని

మిగతా 3లో..

## రవీంద్రభారతిలో ఎస్పీ బాలు కాంస్య విగ్రహం

- పరిపూర్ణ కళాకారుడిని గుర్తుచేసుకున్నా
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**టి మీడియా ,డిసెంబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో :**



బహుముఖ ప్రజ్ఞతో తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన గాన గంధర్వుడి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం అతిథులు, కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. సినిమాల్లో బాలు తొలి పాట పాడిన రోజుని పురస్కరించుకొని ఇవాళ విగ్రహావిష్కరణ చేపట్టారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు విగ్రహాన్ని ఆవిష్కరించారు.బాలు సతీమణి సావిత్రి, కుమారుడు ఎస్పీ చరణ్, కుమార్తె పల్లవి, గాయని ఎస్పీ శైలజ, నటుడు శుభలేఖ సుధాకర్, రామచందర్ రావు, బాపినీడు, సింగర్ కల్పన, పట్నాయక్ తదితరులు హాజరయ్యారు. 7.2 అడుగుల బాలు కాంస్య విగ్రహాన్ని ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించారు. టన్ను కాంస్యంతో దాదాపు 3 నెలలపాటు శ్రమించి విగ్రహాన్ని తారు చేసినట్లు శిల్పి వడయారు తెలిపారు. శిల్పి వడయారుని మంత్రి శ్రీధర్ బాబు సత్కరించారు.

**ఆయన హాస్యం, సమయస్ఫూర్తి అందర్నీ అలరించేది**

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్నేహశీలి, మృదుస్వభావి అని, ఇవాళ పరిపూర్ణ కళాకారుడిని గుర్తు చేసుకుంటున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు పాటకు ఘంటసాల, ఎస్పీ బాలు పట్టం కట్టారని కొనియాడారు. సినీ చరిత్రలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

మిగతా 3లో..

## రూ.100 కోట్లు వెచ్చించినా నిరుపయోగం

### సైకిల్ ట్రాక్‌పైకి దూసుకొస్తున్న భారీ వాహనాలు

**టి మీడియా ,డిసెంబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో :**



ఔటర్ రింగ్ రోడ్డు పక్కన దాదాపు రూ.100 కోట్లతో నిర్మించిన సోలార్ సైకిల్ ట్రాక్ ముఖ్య లక్ష్యం దెబ్బతింటోంది. సైకిల్? ట్రాక్?ను తరచూ ప్రైవేటు కార్యకలాపాలకు వినియోగిస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. తాజాగా కొందరు కుటుంబ కార్యక్రమానికి ట్రాక్?ను వాడుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. నీళ్ల ట్యాంకర్లు, కార్లు అక్కడే నిలిపి గంటల తరబడి తమ కార్యకలాపాలు కొనసాగించారు. ఈ దృశ్యాలను చూసి నెటిజన్లు సైతం తీవ్రంగా మండిపడుతున్నారు.

**ఆరోగ్యం కోసం**

ఐటీ కారిడార్‌లోని ఉద్యోగులు, స్థానికులు సైక్లింగ్ ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సైకిల్? ట్రాక్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించారు. 4.5 మీటర్ల వెడల్పుతో 23 కిలో మీటర్ల దూరం మూడు లైన్లతో హెచ్ఎండీఏ (హైదరాబాద్? మెట్రో పాలిటన్ డెవలప్?మెంట్ అథారిటీ) దీనిని అందుబాటులోకి తీసుకొచ్చింది.

**విడతల వారీగా ఏర్పాటు**

తొలి విడతలో నానక్‌రాంగూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు 8.5 కిలో మీటర్లు, తర్వాత కొల్లూరు నుంచి నార్సింగి వరకు 14.5 కిలో మీటర్లను నిర్మించారు. రూఫ్ టాప్ కింద ట్రాక్ సోలార్ ప్యానెల్స్? పెట్టి 16 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తయ్యేలా ఉన్నతంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం 10 నుంచి 12 మెగావాట్లు ఉత్పత్తి అవుతున్నట్లు సమాచారం. కొన్నిసార్లు ఔటర్‌పై వెళ్లే వాహనాలు ఈ సైకిల్ ట్రాక్‌పైకి వస్తున్నాయి.

**పర్యవేక్షణ కొరవడి**

ట్రాక్ కింద నీడ ఉండటం వల్ల స్థానికులు కొందరు ప్రైవేటు కార్యక్రమాలకు విచ్చలవిడిగా వాడుకుంటున్నారు. సైకిల్? ట్రాక్? మీద హెచ్ఎండీఏ నుంచి కనీస పర్యవేక్షణ లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఏదైనా ఒత్తిడితో వెనక్కి తగ్గుతున్నారనే ఆరోపణలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. గేదెలు, ఆవులు, మేకలు నేరుగా ట్రాక్‌పైకి వస్తున్నాయి. సైక్లింగ్ చేసే వారికి ఇవన్నీ చాలా ఇబ్బందిగా మారాయి.

**ట్రాక్?కు ఓ వైపు పచ్చదనం**

సాధారణ సైకిల్ ట్రాక్ మాదిరిగా కాకుండా దీనిని అత్యంత ఆధునిక వసతులతో తీర్చిదిద్దారు. దక్షిణ కొరియాలోని డేజియాన్ నుంచి సెజోంగ్ నగరాల మధ్య 32 కిలో మీటర్ల పరిధిలో ఆధునిక వసతులతో ఉన్న సైకిల్ ట్రాక్‌ను హెచ్ఎండీఏ అధికారులు అప్పట్లో పరిశీలించి వచ్చారు. అదే పద్ధతిలో హైదరాబాద్? నగరంలోని ఔటర్ రింగ్‌రోడ్డుకు ఇరువైపులా దీన్ని ఏర్పాటు చేశారు. ట్రాక్?కు ఓ వైపు పచ్చదనాన్ని కూడా తీర్చిదిద్దారు.

**సైక్లిస్టులకు రక్షణగా సోలార్ ప్యానెల్స్**

సోలార్? ప్యానెల్స్? వర్షం, ఎండ, విపరీత వాతావరణ పరిస్థితుల నుంచి సైక్లిస్టులకు రక్షణను కల్పిస్తాయి. రెగ్యులర్ ట్రాఫిక్ నుంచి వారికి చాలా భద్రత లభిస్తుంది. అంతేకాదు ఫుడ్ కోర్టులు, సీసీ కెమెరాలు, తాగునీరు, సైకిల్ రిపేర్ షాపులు కూడా ఈ ట్రాక్ వెంట అందుబాటులో ఉన్నాయి. సైక్లిస్టులకు రాత్రి సమాయాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌తో ప్రకాశవంతమైన లైట్లు పని చేస్తాయి. దీంతో కరెంట్ ఖర్చు ఏమాత్రం ఉండదు. 25 ఏళ్లపాటు నిర్మాణ సంస్థే దీన్ని నిర్వహించడంతో పాటు విద్యుత్ శాఖకు తక్కువ ధరకే కరెంట్‌ను విక్రయిస్తుందని హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

**ట్రాక్‌ను ఇకనైనా పర్యవేక్షండి, కాపాడండి**

అత్యంత ఆధునిక సౌకర్యాలతో దాదాపు రూ.100 కోట్లతో నిర్మించిన సైకిల్ ట్రాక్‌ను ఇప్పటినుంచైనా పర్యవేక్షించాలని నెటిజన్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు తమకు ఇష్టం వచ్చినట్లు సైకిల్? ట్రాక్?పై వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మున్సిపల్, హెచ్?ఎండీఏ శాఖల ఉన్నతాధికారులు స్పందించి సైక్లిస్టులకు ట్రాక్?పై ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## టైమ్‌కు రావు-ఉన్నవి బస్టాండ్ నుంచి కదలవు

- ఆర్టీసీ సేవలపై 14,054 కంప్లైంట్స్
- నంబర్ వన్ లో ఖమ్మం డిపో

**టి మీడియా ,డిసెంబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో :**




ఆర్టీసీ సేవలపై ప్రయాణికుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. డ్రైవర్, కండక్టర్ల ప్రవర్తన, పంక్చువాలిటీ, వచ్చే బస్సులు రానట్లు, రానివి వస్తున్నట్లు చూపించే 'గమ్యం' యాప్ ట్రాకింగ్‌తో గందరగోళం, పరిశుభ్రత లేమి, రోడ్లపై ఆగిపోతున్న బస్సులు ఇలా పలు సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. జనవరి–జులై వరకు 7 నెలల్లోనే 14,054 నమోదయ్యాయి. వీటిని ఆర్టీసీ సంస్థ విశ్లేషిస్తోంది. సమయానికి బస్సులు రాకపోవడం, వచ్చినప్పటికీ దూరప్రాంత బస్సులు తిరిగి ఎప్పుడు బయల్దేరుతాయో తెలియకపోవడంతో ఉద్యోగులు, విద్యార్థులు, హాస్పిటల్స్?కు వెళ్లేవారు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీటుకు సీటుకు మధ్య తక్కువ ఖాళీ వల్ల అసౌకర్యం, దుమ్ముతో అపరిశుభ్రం లాంటి సమస్యలు కూడా

మిగతా 3లో..

## శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తులు

### దర్శించుకున్న 25 లక్షల మంది

**టి మీడియా ,డిసెంబర్ 15 , శబరిమల :**



శబరిమల అయ్యప్ప స్వామిని ఈ సీజన్‌లో ఇప్పటివరకు 25 లక్షల మందికి పైగా దర్శించుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఇక్కడికి వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. డిసెంబర్ చివరి వరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శబరిమలలో నవంబరు 16న ప్రారంభమైన మండల పూజా మహోత్సవాలు, డిసెంబర్ 27న ముగియనున్నాయి. 2024లో మొత్తంగా 21 లక్షల మంది అయ్యప్ప దర్శనానికి వచ్చారు.గత ఏడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఏడీజీపీ ఎస్ శ్రీజిత్ పేర్కొన్నారు. గత ఏడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటింది. మొదటి రోజుల్లో భారీ రద్దీ ఏర్పడినప్పటికీ, సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చాం. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, సమర్థమవంతమైన ప్రణాళిక, ఏర్పాట్లు కారణంగా ఆలయంలో దర్శనం సజావుగా కొనసాగుతోంది' అని పేర్కొన్నారు.అయితే వర్చువల్ క్యూ పాస్?ల్లో పేర్కొన్న తేదీన భక్తులు రాకపోవడం వల్లే తాత్కాలిక రద్దీ ఏర్పడిందని శ్రీజిత్ చెప్పారు. భక్తులకు కేటాయించిన తేదీలకు కట్టుబడి ఉంటే ప్రతి ఒక్కరికీ దర్శనం కోసం తగినంత సమయం కేటాయించవచ్చని తెలిపారు. వీకెండ్?లో పోలిస్తే పని దినాల్లోనే రద్దీ ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ నెలాఖరకు రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని రానున్న కాలంలో భక్తులందరికీ సజావుగా దర్శనం అయ్యేలా సమగ్ర ఏర్పాట్లు చేశామని అన్నారు.ఇదిలా ఉండగా శబరిమల పవిత్రయాత్రలో పాల్గొనే అయ్యప్ప భక్తుల సౌలభ్యం కోసం కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు కీలక వెసులుబాటును

# వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు

- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**టి మీడియా ,డిసెంబర్ 15 , తిరుమల :**

తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని చెప్పారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రద్దీ ప్రదేశాల్లో నిరంతర పర్యవేక్షణ**

మొదటి మూడు రోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకెన్లు కేటాయించాం. మిగతా ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిసారించాం. టీటీడీలో ప్రతి విభాగాన్ని పరిశీలిస్తున్నాం. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.దాత మంతెన రామలింగరాజు సహకారంతో పీఏసీలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతాం. ఇటీవల రూ. 9కోట్లు విరాళంగా ఆయన అందించారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తోంది. పలమనేరులో టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన



స్థలంగా గుర్తించాం. మంగళవారం టీటీడీ పాలకమండలి సమావేశం జరుగుతుంది. 50 అజెండా అంశాలపై చర్చిస్తాం. దివ్య వృక్షాల ప్రాజెక్టుపై పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తాం" అని బీఆర్ నాయుడు తెలిపారు.అంతకుముందు వైకుంఠ దర్శనం, సర్వదర్శనం ద్వారా తిరుమలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం యాత్రిక సముదాయాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. ముందుగా బాలాజీ స్టాండ్ ఎదురుగా ఉన్న మాధవం యాత్రిక సముదాయాన్ని తనిఖీలు చేశారు. అక్కడ టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు.గతేడాది జరిగిన వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేటాయింపులో దురదృష్టకరమైన ఘటన చోటుచేసుకుంది. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పని చేశారు. వైకుంఠ ద్వార దర్శనం తొలి మూడు రోజులు డిప్ విడుదల చేశారు. మిగతా ఏడు రోజులకు నేరుగా భక్తులకు దర్శనం ఉంటుంది. భక్తుల మౌలిక వసతులపై యాత్రిక సముదాయాలను పరిశీలించాం. వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులను అందించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. టీటీడీలో ప్రతి విభాగాన్ని పరిశీలిస్తున్నాం. యాత్రిక సముదాయాల్లో అక్కడక్కడ చిన్నచిన్న పనులు ఉన్నాయి." – బీఆర్ నాయుడు, టీటీడీ ఛైర్మన్

**ఎల్లుండి సుప్రభాతం సేవ రద్దు**

అలాగే తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం సుప్రభాతం సేవ రద్దు చేశారు. రేపు(మంగళవారం) మధ్యాహ్నం 1.23 గం.కు ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయి. ఎల్లుండి నుంచి తిరుప్పావై పాశురాలతో శ్రీవారికి మేలుకొలుపు కార్యక్రమం ఉంటుంది. ధనుర్మాసం సందర్భంగా బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన ఉంటుంది. శ్రీవిల్లిపుత్తూరు చిలుకలతో స్వామివారికి అలంకరణ ఉంటుంది. విశేష నైవేద్యాలుగా బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలు నివేదనగా ఉంటాయి. భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ ఉంటుంది.మరోవైపు తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ప్రస్తుతం 12 గంటల సమయం పడుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి భక్తులు 19 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 81,348 మంది భక్తులు దర్శించుకున్నారు. 26,150 మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. తిరుమలలో నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.0 కోట్లు వచ్చింది.



## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు.. పడిపోయిన ఏక్యూఐ

**టి మీడియా ,డిసెంబర్ 15 , న్యూఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. దీంతో ఢిల్లీలో గ్రాప్-4 నిబంధనలు అమలు చేశారు. పొగమంచు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీలో పొగమంచు వల్ల విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పొంగమంచు వల్ల 40 విమాన సర్వీసులను రద్దు చేశారు. ఢిల్లీలో పలు ప్రాంతాల ఏక్యూఐ 450పాయింట్లకు పడిపోయిందని ాతావరణశాఖఅధికారులు వెల్లడించారు. ఢిల్లీ, ఉత్తర భారతదేశంలోని ఇతర విమానాశ్రయాలలో దట్టమైన పొగమంచు అలుముకుందని, దీని వలన దృశ్యమానతపై తీవ్ర ప్రభావం పడుతుందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సోమవారం తెలియజేసింది. విమానాశ్రయానికి వెళ్లే ముందు, దయచేసి సంబంధిత విమానయాన సంస్థతో తాజా విమాన స్థితిని తనిఖీ చేయండి. విమానాశ్రయ వెబ్‌సైట్/యాప్‌లో విమాన సమాచారాన్ని తనిఖీ చేయండి. అదనపు ప్రయాణ సమయాన్ని అనుమతించమని ప్రయాణీకులను కోరుతూ, భద్రతకు అత్యంత ప్రాధాన్యత అంటూ మంత్రిత్వ శాఖ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17న సెలవు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**టి మీడియా ,డిసెంబర్ 15 , కుమ్రం భీం ఆసిఫాబాద్:**



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ లో భాగంగా ఆయా ప్రాంతాలలో సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం/కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం/తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు, విద్యాసంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు, పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పైన పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

## ఒక్క రూపాయికే కడుపు నిండా భోజనం

- సికింద్రాబాద్‌లోని కరుణ కిచెన్

**టి మీడియా ,డిసెంబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో :**

ప్రస్తుత కాలంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో సికింద్రాబాద్‌లోని కరుణ కిచెన్.. నిరుపేదలకు, నిరాశ్రయులకు అక్షయపాత్రలా మారింది. కేవలం ఒక్క రూపాయికే కడుపు నిండా మంచి భోజనాన్ని అందిస్తూ, ఈ కిచెన్ వేలాది మంది ఆకలిని తీరుస్తోంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆ పరిసర ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు, హమాలీలు, రోజువారీ కూలీలు, నిరాశ్రయులు, వృద్ధులు.. ఇలా ఎందరికో 'కరుణ కిచెన్' నిత్యం కడుపునిండా భోజనం పెడుతూ అందరి మన్ననలు పొందుతోంది.. ఆకలి లేని సమాజమే కరుణ కిచెన్ లక్ష్యం.. అని ఈ మహత్తర సేవను అందిస్తున్న కరుణ కిచెన్ వ్యవస్థాపకులు రాకేష్ పేర్కొన్నారు. సేవకు ప్రచారం అవసరం లేదని.. తమ లక్ష్యం కేవలం ఒక్కటే %-% భారతదేశంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు.. అంటూ పేర్కొన్నారు. ఆకలి అనేది చాలా పెద్ద బాధ. దాన్ని తీర్చడానికి తమ వంతు చేస్తున్న చిన్న ప్రయత్నం అని చెబుతున్నారు. కరుణ కిచెన్ కేవలం రూపాయికే భోజనం అందిస్తున్నప్పటికీ, వంటకాల నాణ్యతలో మాత్రం ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రతి రోజు మధ్యాహ్నం వేళ రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందిస్తున్నారు. మెనూలో అన్నం, పప్పు, కూర, పెరుగుతో కూడిన సంపూర్ణ భోజనం ఉంటుంది. కిచెన్‌లోని పరిశుభ్రత, నాణ్యత నిర్వహణ చాలా ఉన్నతంగా ఉంటుందని అక్కడికి వచ్చే భోజనప్రియులు చెబుతున్నారు.

అక్కడ భోజనం చేస్తున్న ఆటోడ్రైవర్లను కదిలిస్తే.. ప్రతి రోజు ఇక్కడే భోజనం



చేస్తాం. బయట హోటల్లో కనీసం రూ.50 అవుతుంది. ఆ డబ్బులు మాకు మిగులుతాయి. రూపాయికే ఇంత మంచి భోజనం దొరకడం మా అదృష్టం. ఇది నిజంగా దేవుడిచ్చిన వరం.. అంటూ ఆనందం వెలిబుచ్చుతున్నారు.నిస్వార్థంగా అందిస్తున్న ఈ సేవకు దాతల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. స్థానిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, అనేక మంది సామాన్య ప్రజలు తమకు తోచిన విధంగా కిచెన్‌కు సరుకులు, నగదు రూపంలో సహాయం అందిస్తున్నారు. ఈ సహాయంతోనే 'కరుణ కిచెన్' నిరంతరాయంగా తన సేవను కొనసాగిస్తోంది. సికింద్రాబాద్‌లోని 'కరుణ కిచెన్' కేవలం ఆకలిని మాత్రమే తీర్చడం లేదు, పేదరికంపై పోరాటంలో మానవత్వం విలువను, దాతృత్వం శక్తిని కూడా చాటి చెబుతోంది. ఈ స్ఫూర్తిదాయకమైన సేవ మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## చివరిరోజు ప్రచారం జోరు

**టీ మీడియా, డిసెంబర్ 15, ఎండపల్లి:**



మండల కేంద్రంలో మూడవ విడత ఎన్నికల ప్రచారం చివరి రోజు అత్యంత జోరుగా సాగింది.స్థానిక నాయకులు మొహ్మద్బ సిర్రజియా, మారంసునీత జెలంధర్రెడ్డి తమప్రచారాన్ని ముమ్మరంచేశారు. భారీప్రజా సంఖ్యతో ఓటర్లను ఆకట్టుకు నేందుకు ఇరువురు నాయకులు భారీ ప్రజా సంఖ్య బలంతో డీజేచప్పుళ్లతో పెద్దపు లులావేశాధారణతో వినూత్నమైన రీతిలో వీధి వీధినా విస్తృతంగాపర్యటించారు. తమపార్టీవి ధానాలు, భవిష్యత్తు ప్రణాళికలను వివరిస్తూ, ఓట్లువేయాల్సిందిగా ప్రజలన ుఅభ్యర్థించారు. ప్రచారం, భారీ జన సమూహంతో వీధి విదిన ఓటర్లనుతమ వైపుతిప్పుకోవడంచివరి రోజు కావడంతో నాయకులు కార్యకర్తలు ఉదయం నుండే శక్తి వంచన లేకుండా ప్రచారంలో పాల్గొన్నారు.



## చివరి రోజు అభ్యంతరాల వెల్లువ

- మూకుమ్మడిగా జడ్‌సీకి విలీన వినతులు

**టి మీడియా ,డిసెంబర్ 15 , మియాపూర్ :**




విలీన మున్సిపాలిటీలు, నూతన వార్డుల విభజనపై అభ్యంతరాల స్వీకరణకు చివరి రోజైన సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ప్రజాప్రతినిధులతో కిక్కిరిసిపోయింది. తమ ప్రాంతాలలో జరిగిన విలీనంపై పెద్ద సంఖ్యలో తమకున్న అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడేకు మంగళవారం ఇక్కడి కార్యాలయంలో అందించారు. పటాన్ నియోజకవర్గ పరిధిలోని భారతీనగర్ డివిజన్‌లో కొంత భాగాన్ని విడదీసి వేరే వార్డులో విలీనం చేసారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో వేలాదిగా ప్రజలు, ఓటర్లున్నారని దానిని రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని కోరారు.అమీన్ పూర్ మున్సిపాలిటీలో 1.20 లక్షలకు పైగా ఓటర్లుండగా అదనంగా కేవలం ఒకే వార్డు చేసారని, జనాభా ప్రాతిపదికన అదనంగా మరో రెండు వార్డులు కావాలని అభ్యర్థించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అదనంగా మరో వార్డును ఏర్పాటు చేయాలని విన్నవించారు. భౌగోళికంగా బొల్లారం మియాపూర్ ప్రాంతానికి దగ్గరగా ఉండగా%%ఆ మున్సిపాలిటీని శేరిలింగంపల్లి జోన్‌లో కాకుండా కూకట్‌పల్లిలో విలీనం చేసారని, అక్కడి నుంచి విడదీసి శేరిలింగంపల్లిలో కలపాలని కోరారు. పరిపాలనా సౌలభ్యం కోసం జోనల్ కార్యాలయాన్ని విలీన మున్సిపాలిటీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలని కోరారు. పటాన్ చెరు సర్కిల్‌లో జేపీ నగర్ పేరుతో వార్డును ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ప్రజాప్రతినిధుల అభ్యంతరాలను కమిషనర్ దృష్టికి తీసుకెళామని జోనల్ కమిషనర్ హేమంత్ పేర్కొన్నారు.శేరిలింగంపల్లి డివిజన్‌లో అదనంగా మసీదుబండ వార్డును ఏర్పాటు చేసినప్పటికీ అందులో కేవలం 15 వేల ఓట్లు మాత్రమే బదలాయించారని, శేరిలింగంపల్లిలో పెద్ద మొత్తంలో ఉన్న ఓట్లను మసీదుబండ వార్డుకు బదలాయించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ భాజాపా ఇంఛార్జి రవికుమార్ యాదవ్ జడ్‌సీని కోరారు. ఈ మేరకు తమ అభ్యంతరాన్ని లిఖిత పూర్వకంగా అందించారు. మియాపూర్ డివిజన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన బీకే ఎన్‌క్లేవ్ వార్డు పేరును మక్తాగా మార్చాలని ఆయన అభ్యర్థించారు.

## ఎమ్మెల్యే సునీత రెడ్డి కాన్వాయ్‌ని అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

- కాంగ్రెస్, బి ఆర్ ఎస్ కార్యకర్తల బాహాబాహీ
- రంగంపేటలో ఉద్రిక్తత

**టి మీడియా ,డిసెంబర్ 15 , కొల్చారం:**

మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం చివరి రోజైన సోమవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పాటలతో బతుకమ్మ ఆడుతూ ఉండగా రంగంపేటలో ఎన్నికల ప్రచారం కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాన్వాయ్ వచ్చింది. ఎమ్మెల్యే కాన్వాయ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుపడడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.దీంతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కారు నుండి దిగి నడుచుకుంటూ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం కోసం రంగంపేట కింది బజార్ వైపు వెళ్లారు. అయినప్పటికీ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. సమయానికి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ స్పందించి వర్గాలను తన సిబ్బందితో కలిసి నెట్టివేసి శాంతింపజేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

## వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**టి మీడియా ,డిసెంబర్ 15 , రేగొండ:**



వ్యవసాయాధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రేగొండ మండలం భాగిర్దిపేట క్రాస్ రోడ్డులో ఎస్బిఐ భూపాలపల్లి వారి సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీ వీరభద్ర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించాలంటే ఇలాంటి పరిశ్రమలు మరింతగా అవసరమని అన్నారు.ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులకు రవాణా ఖర్చులు తగ్గి లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలు అమలు చేస్తోందని, స్థానిక పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రామన్నగూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ రవళిక – వీరూ నాయక్ తదితరులు ఉన్నారు.

## భద్రాచలంలో సెల్ఫీ సూసైడ్ కలకలం

**టి మీడియా ,డిసెంబర్ 15 , భద్రాచలం :**




భద్రాచలంలో మహాజన మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకలలత సోమవారం ఆత్మహత్యాయత్నం చేశారు. ఆమె నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేయగా, చికిత్స నిమిత్తం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమె ఒక సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఒక వివాదాన్ని పరిష్కరించే విషయంలో కొంతమంది దళిత సంఘం నాయకులు తనను వేధిస్తున్నారని ఆమె ఆరోపించింది. ఒక మహిళకు జరిగిన అన్యాయం విషయంలో తాను జోక్యం చేసుకున్నందుకు, గుండే సుహాసిని, తోకల దుర్గా ప్రసాద్, ముద్ద పిచ్చయ్య, కనక శ్రీను, టి. రమణయ్య అనే కొందరు వ్యక్తులు తనను వేధిస్తున్నారని లత ఆరోపించారు. ఈ విషయం స్థానిక పోలీసులకు కూడా తెలుసని చెప్పారు. ఆమె మరణానికి బాధ్యులైన వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదని మేకల లత విజ్ఞప్తి చేసింది. ఈ ఘటన భద్రాచలంలో కలకలం రేపింది.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసన

- తాడేపల్లి కార్యాలయానికి కోటి సంతకాలు

**టి మీడియా ,డిసెంబర్ 15 , అమరావతి :**



ఏపీలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమ ర్యాలీ నిర్వహించింది. గత రెండు నెలలుగా చేపట్టిన కోటి సంతకాలను అన్ని జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వైసీపీ కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని నిర్వహించింది. సేకరించిన సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు అందించేందుకు ఉద్యమాన్ని నిర్వహించింది.ఇందులో భాగంగా తిరుపతిలో మాజీ మంత్రులు ఆర్‌కే రోజా, పెద్దిరెడ్డి రామాచంద్రారెడ్డి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తదితరులు ర్యాలీ నిర్వహించారు. అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, తదితరులు పాల్గొన్నారు.కృష్ణా జిల్లాలో మాజీ మంత్రి పేర్ని నాని సంతకాల ప్రతులను తరలించే లారీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ విమానాల్లో తిరగడానికే సమయం సరిపోతుందని, ప్రభుత్వ ధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలను ప్రభుత్వ పరంగా నిర్మాణ పనులను పూర్తి చేయకుండా ప్రైవేట్‌పరం చేసి పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మాజీ మేయర్

**టి మీడియా ,డిసెంబర్ 15 , మేడిపల్లి :**



జీహెచ్ఎంసీ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల రోడ్డు వెడల్పు చేపడుతున్న పనులను బోడుప్పల్ మున్సిపల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, హెచ్ఎండిఏ ఈఈ శ్రీనివాస్, డిఈ సత్య ప్రసాద్, ఏఈ విశ్వజిత్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్, రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్న విధానాన్ని పరిశీలించారు.రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజ్ సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలను పాటించాలని పలు సూచనలు చేశారు. రోడ్డ దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా తొందరగా పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీ వ్యవస్థ సరైన విధంగా ఉండాలని అధికారులను కోరమని దానికి సానుకూలంగా స్పందించారని అజయ్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని మృతి

**టి మీడియా ,డిసెంబర్ 15 , హైదరాబాద్:**




హయత్‌నగర్ పోలీస్ స్టేషన్పరిధిలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ కాలనీ సమీపంలో రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన కారు ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఢీకొట్టింది. మృతురాలిని ఐశ్వర్యగా గుర్తించారు. ఈ ప్రమాదంలో వైద్య విద్యార్థిని అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె తండ్రికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని ఐశ్వర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. రద్దీగా ఉండే రోడ్డుపై ప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐశ్వర్య మృతితో వారి కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది.

# భారీగా డిపాజిట్లు రాగానే సొమ్ము పక్కదారి

- అజ్ఞాతంలోకి లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సీఈవో

**టి మీడియా ,డిసెంబర్ 15 , విస్సన్నపేట :**
ప్రస్తుతం మన భవిష్యత్తు ఏంటి, రాబోయే తరాలకు భరోసా ఏంటి, వీటిని దృష్టిలో పెట్టుకుని పేదలు, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తామని' రంగురంగుల బ్రోచర్లతో ఊరూరా తిరిగి శివాని, దుర్గాప్రసాద్ దంపతులు అందరినీ నమ్మించారు. భారీగా డిపాజిట్లు రాగానే సొమ్ము పక్కదారి పట్టించి బోర్డు తిప్పేశారు. భారీ సంఖ్యలో సామాన్యులు లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థలో కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయారు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయన్సర్లతో భారీగా ప్రచారం చేశారు. ఆ తరువాత మచిలీపట్నం, భవానీపురం, విస్సన్నపేట, రాజోలు, కాకినాడ, ఏలూరు, ఖమ్మం, తదితర చోట్ల కార్యాలయాలు స్థాపించి డిపాజిట్లు వసూలు చేసి నిండా ముంచేశారు.



**ప్రత్యేక బృందాలు**
విస్సన్నపేట ఠాణాలో గత శుక్రవారం రాత్రి ఈ సంస్థపై కేసు పెట్టారు. ఇంకా పలువురు బాధితులు వరుసపెట్టి వెళ్తున్నారు. భారీగా బాధితులతో ముడిపడిన అంశం కావడంతో దర్యాప్తు కోసం పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఎంత వసూలు చేశారు, ఇప్పటికి ఎంత చెల్లించారు? డిపాజిట్‌దారులకు ఇచ్చిన బాండ్లు పరిశీలించనున్నారు. సంస్థ బ్యాంకు ఖాతాల నుంచి సొమ్ము ఎక్కడికి తరలింది, నిర్వాహకులు బినామీ పేర్లతో ఆస్తులు ఏమైనా కొన్నారా అని తేల్చనున్నారు. బ్యాంకు లావాదేవీల స్టేట్‌మెంట్లు తీసుకొని ఖాతాలను ఫ్రీజ్ చేయనున్నారు. దుర్గాప్రసాద్, శివానిల బంధువుల ఆస్తులను కూడా పరిశీలించనున్నారు. బాధితుల చిట్టా తయారీలో పోలీసులు నిమగ్నమయ్యారు.

**బంధువుల పేర్లతో రిజిస్ట్రేషన్**
రెడ్డిగూడెం మండలంలో శివాని కనిపిస్తే పట్టుకున్నారని ప్రచారం జరిగినా పోలీసులు ధ్రువీకరించలేదు. శుక్రవారం మద్దెలపర్వలో ఆమె తల్లిదండ్రుల ఇంటికి బాధితులు వెళ్లి పరిశీలించగా 250 గ్రాముల బంగారు నగలు కొన్న రశీదులు దొరికాయి. నూజివీడులో ఓ దుకాణంలో ఏడాదిలోపు కొన్న బిల్లులు కనిపించాయి. శివాని, ఆమె బంధువులు కొందరు కనిపించడం లేదని బాధితులు చెప్తున్నారు. సంస్థకు చెందిన 7 కరెంటు ఖాతాల నుంచి కుటుంబీకులు, బంధువుల బ్యాంకు ఖాతాలకు రూ. 2-3 కోట్లు బదిలీ అయినట్లు భావిస్తున్నారు. శివాని స్థలాలు కొన్ని ఆమె బంధువుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు.

**నిలదీసిన వారికి అరకొరే**
పేద, మధ్యతరగతి ప్రజలనే లక్ష్యంగా చేసుకుని నిర్వాహకులు డిపాజిట్లు వసూలు చేశారు. వీరిలోనూ డ్వాక్రా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వీరికి రుణాలు మంజూరు అవగానే ఊళ్లలో సమావేశాలు పెట్టి, సంస్థలో పెట్టుబడి పెట్టాలని అధిక వడ్డీ ఆశ చూపారు. దీంతో చాలాచోట్ల పొదుపు మహిళలు ఎక్కువగా డిపాజిట్లు చేశారు. బంగారాన్ని, ఇంటి పత్రాలను సైతం తనఖా పెట్టి మరీ డిపాజిట్ చేశారు. మార్చి నుంచే చెల్లింపులు ఆగాయి. గట్టిగా నిలదీసిన వారికి అరకొరే ఇచ్చారు. మరికొందరికి చెక్కులిచ్చి చేతులు దులుపుకొన్నారు.

**యాజమాన్యంపై కేసు**
విస్సన్నపేటలో లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి మూసేసిన యజమానులపై స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన బాధితుడు అట్టదేవర రాజేష్ విస్సన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఎస్సై జి.రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుదారు ఆ సంస్థ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, శివాని దంపతులకు రాజేష్ రూ. 5,00,000లు పెట్టుబడి నిమిత్తం ఇచ్చారని దానికి సంబంధించి లాభాలు ఇవ్వకుండా ఉండటంతో రాజేష్ పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. సంస్థ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ ఇప్పటికే మృతి చెందగా ఆయన భార్య శివాని అజ్ఞాతంలో ఉన్నారని తనతో పాటు మరికొంత మంది ఎల్‌బీఎఫ్ సంస్థలో పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. రాజేష్ ఫిర్యాదు మేరకు చీటింగ్, డిపాజిటర్ యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. సంస్థ బాధితులు ఎవరు ఉన్నా స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తామని అన్నారు.

# మంటల్లో కాలుతున్న కర్రలతో దాడి

- చేతులు విరిచి, చెవిని కోసి

**టి మీడియా ,డిసెంబర్ 15 , నలంద :**
ఓ వీధి వ్యాపారిపై కొందరు దుండగులు అత్యంత దారుణానికి ఒడిగట్టారు. కాలుతున్న మంటల్లో నుంచి కర్రలు తీసి అత్యంత క్రూరంగా గాయపరిచారు. అంతటితో ఆగకుండా బాధితుడి చేతులు విరిచి, చెవిని కోశారు. తీవ్ర గాయాలపాలైన ఆ వ్యాపారి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు. ఈ ఘటన బిహార్?లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నలంద జిల్లా బిహార్‌షరీఫ్‌లోని గగన్‌దివాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్? అథర్?(40) తన అత్తమామలతో కలిసి నివాసం ఉంటున్నాడు. దుస్తుల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజూవారి లాగే డిసెంబరు 5న వ్యాపారం ముగించుకుని సైకిల్??పై ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. ఈ క్రమంలో భటటాపర్? గ్రామం సమీపంలోకి రాగానే తాను ప్రయాణించే సైకిల్? పంక్చర్ అయ్యింది.? దాంతో కొంత దూరం వరకు నడిచుకుంటూ వెళ్లారు. ఈ క్రమంలో అతడికి చలి మంట కాచుకుంటున్న కొంతమంది కనిపించారు.వెంటనే వారి వద్దకు వెళ్లి దగ్గరలో సైకిల్ పంక్చర్?? షాపేమైనా ఉందా? అని వారిని అడిగాడు. అది గమనించిన ఆ గుంపు మొదట అథర్?ను దోచుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో సదరు వ్యక్తులు అథర్?పై దాడికి పాల్పడ్డారు. మంటల్లో కాలుతున్న కర్రలను తీసి అథర్?పై దాడి చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి తన వద్ద ఉన్న ఆయుధంతో అథర్? చెవిని కోసేశాడు. దీంతో బాధితుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు."నా సోదరుడు తన అత్తమామల ఇంట్లో ఉంటూ దుస్తులు విక్రయించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. వ్యాపారం అనంతరం ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో కొంతమంది అతడిపై దాడి చేశారు. పోలీసులు అతన్ని ఆసుపత్రిలో చేర్చారు. కానీ చికిత్స పొందుతూ అతడు మరణించాడు"



**మహ్మద్ షకీబ్, మృతుడి సోదరుడు**
సమాచారం అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న అథర్?ను నవాడా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు అతడిని నలందలోని పావాపురిలోని విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లమని సూచించారు. కొద్ది రోజులపాటు ప్రాణాలతో కొట్టుమిట్టాడిన అథర్? చికిత్స పొందుతూ డిసెంబర్ 12 మరణించాడు. దీంతో అథర్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నాం. దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్? సైన్స్ లాబొరేటరీ నుంచి ఆధారాలు సేకరించాం. అలాగే మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం బిహార్‌షరీఫ్ సదర్ ఆసుపత్రికి తరలించాం. కాగా ఈ ఘటనలో ఇప్పటికే 10 మందిపై కేసు నమోదు చేశాం. అందులో నలుగురిని అరెస్ట్? చేశాం. పోస్ట్?మార్టం రిపోర్ట్ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటున్నాం"
ఇదిలా ఉండగా, ఈ ఘటన బిహార్? రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని సోషల్? మీడియాలో పోస్ట్?లు పెడుతున్నారు. శాంతిభద్రతల గురించి ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నలంద జిల్లా అధ్యక్షుడు కలీం ఖాన్, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బాధితుడి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.బాధితుడి కుటుంబానికి తగిన ఆర్థిక పరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అలాగే ఈ కేసులో వేగవంతమైన, న్యాయమైన విచారణను చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బాధితుడి కుటుంబానికి తప్పకుండా న్యాయం జరగాలి. నిందితులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలి"
-కలీం ఖాన్, జిల్లా అధ్యక్షుడు,నలంద

# టైమ్‌కు రావు-ఉన్నవి బస్టాండ్ నుంచి కదలవు

(మొదటిపేజీ తరువాయి..)

ఎక్కువగా ఉన్నాయి.

**సమయపాలన లేకపోవడమే అతిపెద్ద సమస్య**
ఓ ఆర్టీసీ గరుడ ప్లస్ బస్ ఇటీవల ఎంజీబీఎస్‌లో బయల్దేరి దిల్‌సుఖ్‌నగర్‌లో 25 నిమిషాలు, ఎల్‌బీనగర్‌లో 20 నిమిషాల పాటు ఆగింది. అక్కడి నుంచి స్టార్ట్? కాగానే హమ్మయ్య ఇక బయల్దేరిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకునే సరికి చౌటుప్పల్ రాకముందే ఓ ప్రైవేటు హోటల్ దగ్గర డ్రైవర్ మరో అరగంట ఆపారు. దీంతో ఆ బస్సెక్కి సూర్యాపేట, కోదాడ వెళ్లే ప్రయాణికులు చాలా ఆలస్యంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాల్సి వచ్చింది. పలు లహరీ బస్సుల్లోనూ ఇదే సమస్య. ఇలా పలు బస్సుల రాకపోకల్లో సమయపాలన కనిపించట్లేదు.

**పంక్చువాలిటీనే పెద్ద తలనొప్పి**
కండక్టర్, డ్రైవర్ ప్రవర్తన సరిగా లేదంటూ, మర్యాదగా మాట్లాడకపోవడం తదితర విషయాలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రయాణికులతో మర్యాదగా మెలగాలంటూ ఆర్టీసీ యజమాన్యం డ్రైవర్లు, కండక్టర్లకు కొన్ని వారాల క్రితమే కీలక ఆదేశాలు జారీచేసింది. నిర్వహణ లోపాల కారణంగా బస్సులు రోడ్లపైనే ఆగిపోతున్నాయి. మరమ్మతు చేసే వరకు, లేదంటే మరో బస్సొచ్చేంత వరకు ప్రయాణికులు పడిగాపులు కాయాల్సి వస్తోంది.

**ఒక చేత్తో స్టీరింగ్? తిప్పుతూ**
కొంతమంది డ్రైవర్లు బస్సుల్ని ప్రమాదకర రీతిలో నడుపుతున్నారు. మరికొంతమంది ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ, మరో చేత్తో సెల్‌ఫోన్, ఇంకొందరు ఇయర్‌ఫోన్లు, బ్లూటూత్ వాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. బ్రేక్? ఫాస్ట్, భోజనానికి హాల్ట్ ఉన్న బస్టాండ్లలోని హోటళ్లకే వెళ్లాలి. కానీ కొంతమంది డ్రైవర్లు తమకు నచ్చిన దాబాలు, హోటళ్ల దగ్గర బస్సులను ఆపుతున్నారు. ఆ తర్వాత వెంటనే ప్రధాన పట్టణాల్లోని స్టాప్ ఉండటంతో అక్కడా బస్సు ఆపాల్సిన పరిస్థితితో ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**ఖమ్మం డిపోపై అధిక ఫిర్యాదులు**
ఆర్టీసీ డిపోల్లో తీరుపై కూడా ఫిర్యాదులొచ్చాయి. వీటిలో ఖమ్మం టాప్?లో ఉంది. ఐదొందలకు పైగా కంప్లైంట్స్? రాగా, రెండో స్థానం వరంగల్-1ది. ఇక్కడ నాలుగొందల పైనే ఫిర్యాదులు వచ్చాయి. ఆ తర్వాత స్థానాల్లో నిర్మల్, మంచిర్యాల, సత్తుపల్లి, గోదావరిఖని, భద్రాచలం, కరీంనగర్-2 ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్-1, నిజామాబాద్-2, బోధన్, మణుగూరు, కోరుట్ల, వేములవాడ, భూపాలపల్లి, కొత్తగూడెం, ఆర్మూర్, మధిర తదితర డిపోలున్నాయి. సమస్యలపై ఆర్టీసీ దృష్టి సారించి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించడంపై దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది.



# సేవకులను ఎంచుకోండి

- ఎర్రజెండాతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**టి మీడియా ,డిసెంబర్ 15 , గరిడేపల్లి:**
నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలని, ప్రజలను పాలించే నాయకుడు కాకుండా సేవకుడిగా పని చేయాలని అది సిపిఎం పార్టీ ఎర్ర జెండా కార్యకర్తలతోనే సాధ్యమవుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో సిపిఎం బలపరిచిన అభ్యర్థి బోయిళ్ల కవిత నవీన్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు వృద్ధులకు యువకులకు రైతులకు నేరుగా కలిసి సిపిఎం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల అభివృద్ధి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పోరాటాల ఫలితమే గాని సాగుతుందని గుర్తుచేశారు. ఎర్రజెండాతోనే గ్రామాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేద ప్రజలకు సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. డబ్బు మద్యం ప్రలోభవాలకు గురి కాకుండా నిజమైన నిజాయితీ గల ప్రజా సేవకులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. లక్షలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో పోటీ చేసే గెలిచాక రెట్టింపు సంపాదించుకుంటారని అన్నారు. కానీ ఎర్రజెండా అభ్యర్థులు అలా కాకుండా కేవలం ప్రజల కోసమే పని చేస్తారని చెప్పారు.వామపక్ష ప్రజాతంత్రం లౌకిక శక్తులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ వారు గెలిస్తేనే పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వారు అన్నారు. కమ్యూనిస్టులు, నీతి నిజాయితీలతో కూడిన పాలన అందిస్తారన్నారు. పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో కూడా కమ్యూనిస్టు పార్టీల తరుపున పోటీ చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు నగేష్,మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్,యానాల సోమయ్య,బోయిళ్ల అర్జున్,బోయిళ్ళ కవిత నవీన్, దోసపాటి సుధాకర్,యానాల సుశీల,మీసాల వెంకన్న,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్

- విచారణ వాయిదా

**టి మీడియా ,డిసెంబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో :**
జీహెచ్‌ఎంసీలోని డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ వినయ్? కుమార్ అనే వ్యక్తి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?ను అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి ఈ పిటిషన్?పై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డివిజన్ల పెంపు పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరిన పిటిషనర్ తన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోలేదని పిటిషనర్ అన్నారు. పిటిషన్‌పై విచారణను రేపటికి వాయిదా వేసింది హైకోర్టు.




**జీహెచ్‌ఎంసీ వద్ద బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన**
కావాడిగూడలో ఉన్న దోమల గూడ డివిజన్ ప్రత్యేక డివిజన్ చేయాలంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ శ్రేణులు జీహెచ్?ఎంసీ వద్ద ఆందోళన చేశారు. 80 శాతం జనాభా కలిగిన డివజన్ పేరు తీసేయడం సరైన పద్ధతి కాదని దోమలగూడ డివిజన్ నేతలు తెలిపారు. ఇప్పటికైనా తమ డివిజన్ పేరు మార్చాలని కోరారు. ఆందోళనకు దిగిన అఖిలపక్ష నేతలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్? జెనరల్ సెక్రటరీ సాయి కృష్ణ, బీజేపీ ఓబీసీ మోర్చా నేత శ్రీనివాస్ యాదవ్ నిరసనలో పాల్గొని దోమలగూడ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**మమ్మల్ని అడగరా**
జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. డివిజన్ల పురనర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం ఇచ్చామన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ ఏ ప్రాతిపదికన ప్రకారం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందుతున్న ఈ తరుణంలో జీహెచ్‌ఎంసీ పెరగడం బాగుంది. అందరి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అభ్యంతరాలు తెలుసుకోకపోవడం అవేదనగా ఉంది. అంతే తప్ప జీహెచ్‌ఎంసీ పెరుగుతుండటంలో అభ్యతరం లేదు."- దానం నాగేందర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే

**తొందరపాటు ఎందుకు**
తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ గద్వాల విజయలక్ష్మికి బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. డివిజన్ల పునర్విభజనలోని తప్పిదాలను సరిచేయాలని ఆ పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా చేశారని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పని పేర్కొన్నారు.

**బీజేపీ చర్చలు**
జీహెచ్‌ఎంసీ పరిధిలోని బీజేపీ కార్పొరేటర్లతో రామచందర్‌రావు సమావేశం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై కార్పొరేటర్లతో చర్చించారు. కౌన్సిల్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు వ్యవహరించాల్సిన వ్యూహంపై చర్చలు జరిపారు.

**నూతన డివిజన్లపై జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదులు, అభ్యంతరాలు**
బృహత్ హైదరాబాద్ నగరంలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో హైదరాబాద్‌ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్‌ఎంసీలోని డివిజన్ల సంఖ్య సుమారు రెట్టింపు అయ్యాయి. కొన్నిచోట్ల హద్దులు, నూతన డివిజన్లపై జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదులు, అభ్యంతరాలు అందాయి.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

**టి మీడియా ,డిసెంబర్ 15 , హైదరాబాద్:**
బంగారం ధరలురోజురోజుకు పెరుగుతున్నాయి. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 1,31,270కి చేరగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ. 1,25,850కి చేరింది. హైదరాబాద్ లో కిలో వెండి ధర రూ. 1,96,265కి పెరిగింది. నిపుణులు అంచనా వేసినట్లే బంగారం భవిష్యత్తులో సామాన్యులకు అందని బంగారు కొండగా మారనుంది. 2025 సంవత్సరం బంగారం ధరలు ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది మొత్తం పసిడి ధరలు పెరుగుతూ వచ్చాయి. సోమవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే 24 క్యారెట్ల గ్రాము %+శీశ్రీ౯% ధర రూ. 82 పెరిగి రూ. 13,473 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 75 పెరిగి రూ. 12,350 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 62 పెరిగి రూ. 10,105 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 8,200 పెరిగి రూ. 13,47,300 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు రూ. 7500 పెరిగి రూ. 12,35,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు ధర రూ. 6200 పెరిగి రూ. 10,10,500 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ధరలు పెరిగిపోవడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు



# శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తులు

(మొదటిపేజీ తరువాయి..)

కల్పించారు. ఇరుముడిని (కొబ్బరికాయతో పాటు) వారితోపాటు నేరుగా విమానంలోకి తీసుకెళ్లడానికి అనుమతిస్తున్నట్లు గత నెలలో ప్రకటించారు. ఇరుముడికి ఉన్న పవిత్రత, భావోద్వేగాల్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు దాన్ని తమతోపాటు విమానంలోకి తీసుకెళ్లేందుకు తమ శాఖ అనుమతి ఇచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో అన్ని భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూనే భక్తుల సంప్రదాయాలు, ఆచారాలకు భంగం కలుగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ, ప్రతి భక్తుడికీ సౌలభ్యం, మర్యాద, ఆత్మగౌరవం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. శబరిమల యాత్రకు వెళ్లే భక్తులు, విమానాశ్రయ భద్రతా తనిఖీలను పూర్తి చేశాక ఇరుముడిని విమాన క్యాబిన్‌లో తమతో పాటు తీసుకెళ్లవచ్చన్నారు. అయితే ఇరుముడి స్క్రీనింగ్, తనిఖీల విషయంలో అధికారుల సూచనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు.

**భక్తుల కోసం ఏర్పాట్లు**
అలాగే శబరిమల అయ్యప్ప దర్శనం కోసం క్యూలో వేచి ఉండే భక్తులకు బిస్కెట్లు, తాగునీరు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. చిన్నారులు, మహిళల కోసం ప్రత్యేక క్యూ వ్యవస్థను తీసుకొచ్చారు. దొంగల నుంచి భక్తుల రక్షణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను, మాలికప్పురంలోని అన్నదాన మండపంలో భక్తులకు తగినంత ఆహారం లభించేలా ఏర్పాట్లు చేశారు. శబరిమల కొండ ఎక్కేటప్పుడు కండరాల నొప్పితో బాధపడే యాత్రికులకు సహాయం చేయడానికి సన్నిధానంలో 24 గంటల ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం పనిచేస్తుంది. పంబా, సన్నిధానంలో ఆఫ్ రోడ్ అంబులెన్స్?లు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. 41రోజుల పాటు జరిగే మండల పూజ డిసెంబర్ 27న ముగుస్తుంది. అదే రోజు రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసేస్తారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిలక్కు కోసం ఆలయాన్ని తెరుస్తారు. 2026 జనవరి 14న మకర జ్యోతి దర్శనం ఉంటుంది. అదే నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు.

# రవీంద్రభారతిలో ఎస్పీ బాలు కాంస్య విగ్రహం

(మొదటిపేజీ తరువాయి..)

పేరు చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. ఎస్పీ బాలు గళం సంగీత దర్శకుడు ఏది కోరుకుంటుందో అది ఇచ్చే అక్షయపాత్రని, గళంలో వైవిధ్యం చూపడం ఎస్పీ ప్రత్యేకతని చెప్పారు.

**మనం అమ్మభాషలోనే మాట్లాడాలి**
'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా వందల మంది గాయకులను పరిచయం చేశారని వెంకయ్య నాయుడు గుర్తు చేసుకున్నారు. మన పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్పాలని సూచించారు. వీలున్న ప్రతిచోటా మనం అమ్మభాషలోనే మాట్లాడాలని కోరారు. ఎందరో యువకళాకారులకు మార్గదర్శకత్వం చేశారని, ఎస్పీ బాలు పెద్దల పట్ల ఎప్పుడూ కృతజ్ఞత చూపించేవారని, ఈ విగ్రహం కళాత్మక ఆత్మకు, అభిమానుల ప్రేమకు స్మృతి చిహ్నమని వివరించారు.

**అభిమానుల కోరిక మేరకు విగ్రహం ఏర్పాటు**
బాలు ఓ కులం, ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. సంగీతానికి ప్రాంతం, భాషా బేధం లేదని తెలిపారు. బాల సుబ్రహ్మణ్యం అభిమానుల కోరిక మేరకు విగ్రహం ఏర్పాటు చేసినట్లు వివరించిన మంత్రి 14 భాషల్లో వేలాది పాటలు పాడిన సంగీత ప్రపంచ రారాజు బాలు అంటూ కొనియాడారు.అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారు : తన తండ్రి బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ తెలిపారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగు సంవత్సరాలుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమని అన్నారు.

# పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆస్తి

(మొదటిపేజీ తరువాయి..)

సీఎం ప్రకటించారు. ఇంటికో పారిశ్రామికవేత్త నినాదాన్ని ఆర్యవైశ్యులు అందిపుచ్చుకోవాలన్నారు.అలాగే మూడు ప్రాంతాలను అభివృద్ధి చేసి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతిని నెంబర్-1గా నిలబెట్టినప్పుడే పొట్టిశ్రీరాములుకు నిజమైన నివాళి అని గుర్తు చేశారు. మరో 22 ఏళ్లలో తెలుగుజాతి నెంబర్-1గా నిలిచి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాసవీ పెనుగొండ గ్రామం ప్రకటించినందుకు గ్రామస్థులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. థాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

**రాజధాని పేరు చెప్పుకోలేని పరిస్థితి**
సంపద సృష్టించటానికి ఏకైక విధానం పీపీపీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పీపీపీపై వైఎస్సార్సీపీ అనవసర రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. పీపీపీ అంటే ప్రభుత్వ ఆస్తి అని గుర్తించాలని హితవు పలికారు. పీపీపీ మెరుగైన విధానం అని కేంద్రం కూడా స్పష్టం చేసిందని గుర్తు చేశారు. భావితరాల కోసం సంపద సృష్టించి ఆదాయం పెంచేందుకే పీపీపీ పద్దతిలో వివిధ ప్రాజెక్టులు తెస్తున్నామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వం తెచ్చిన 3 రాజధానులు విధానం మహాకుట్ర అని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్ర రాజధాని ఏదీ అంటే చెప్పుకోలేని పరిస్థితి తెచ్చి అపహాస్యం చేశారని ఆక్షేపించారు. ఇవాళ ఏపీ రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు.